జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 20 | జూన్ | 2026 ◆ పేజీలు : 7


## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం టౌన్ , జూన్ 19 ప్రజా జ్యోతి** విరివిగా ప్రజలకు ఉపయోగ పడే వివిధ రకాల మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటే వాతావరణం ఆహ్లాదకరంగా ఉండి ఎటువంటి అనారోగ్యాలు దరి చేర వని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు తన చాంబర్లో ఫారెస్ట్, ఐ టి సి, ఎం ఎన్ ఆర్ ఏ జి ఎస్, గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి సారపాక గ్రామ పంచాయతీలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించడానికి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో రాల్ మాట్లాడుతూ పారిశ్రామిక

మిగతా 2 లో...




2 లో..

- అనర్హులను నియమించారా..?
- అర్హులను పక్కన పెట్టారా..?
- బీఈడీ అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత లేదా..?
- డిగ్రీ మెరిట్ తక్కువ ఉన్నవారికే అందలం..?
- రాజకీయ జోక్యంతోనే నియామకాలు జరిగాయా..?
- విద్యాశాఖ అధికారులకు తెలియకుండానే ప్రక్రియ పూర్తైందా..?
- సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికితీయాలని డిమాండ్

### ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల ఎంపికపై ...

# విచారణ జరిగేనా..?

ఇల్లందు పట్టణంలోని స్టేషన్ బస్తీ ప్రీ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల జరిగిన ఇన్స్ట్రక్టర్ పోస్టుల ఎంపిక ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్హతలు, మెరిట్ ఆధారంగా కాకుండా ఇష్టానుసారంగా ఎంపికలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎంపిక ప్రక్రియ పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికంగా అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.... బీఈడీ అర్హతతో పాటు మెరుగైన విద్యార్హతలు, ఎక్కువ మెరిట్ మార్కులు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారికి అవకాశం దక్కలేదని తెలుస్తుంది. మరోవైపు తక్కువ మెరిట్ కలిగిన అభ్యర్థులకు పోస్టులు కట్టబెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎంపిక ప్రక్రియలో ఏ ప్రమాణాలను అనుసరించారనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి





**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 19 ,(ప్రజా జ్యోతి )** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లాల వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అమలుపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, తిరిగి స్వీకరణ, అర్హులైన ఓటర్ల వివరాల నమోదు తదితర ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బూత్ లెవెల్ అధికారికి కార్యక్రమానికి సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాల వారీగా ఎస్ఐఆర్ ప్రక్రియ అమలుకు చేపట్టిన చర్యలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాలు, ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్లను

మిగతా 2 లో...

## భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

- సాదా బైనామా ,రీ సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 19,(ప్రజా జ్యోతి)** భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, సాదా బైనామా, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సేవలను ప్రజలకు వేగవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి

మిగతా 2 లో...

## వర్షాలు అడ్డొచ్చినా బొగ్గు కొరత ఉండదు

- థర్మల్ కేంద్రాలకు నిరంతర సరఫరా చేస్తాం
- జెన్‌కోతో సమన్వయ సమావేశంలో సింగరేణి సీఎండీ బుద్ద ప్రకాశ్ జ్యోతి




**కొత్తగూడెం, జూన్ 19 (ప్రజాజ్యోతి )** వర్షాకాలంలో ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఉత్పత్తికి ఆటంకాలు ఎదురైనా రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రానీయబోమని సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ అవసరాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికలతో బొగ్గు సరఫరా కొనసాగిస్తామని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో తెలంగాణ జెన్‌కో ఛైర్మన్ డాక్టర్ హరీష్‌తో జరిగిన సమన్వయ సమావేశంలో వర్షాకాలంలో బొగ్గు సరఫరా, నిల్వలు, విద్యుత్ ఉత్పత్తి అవసరాలపై విస్తృతంగా చర్చించారు. యాదాద్రి

మిగతా 2 లో...

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి...)

ప్రాంతమైన సారపాకలో పర్యావరణం కలుషితం కాకుండా సారపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా సంవత్సరానికి 25 వేల మొక్కలు చొప్పున నాలుగు సంవత్సరాలకు లక్ష మొక్కలు సారపాక లోని ప్రజలు ఎక్కువగా సంచరించే ఖాళీ ప్రదేశాలలో, గోదావరి పరివాహక ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్లలో, ప్రజలకు ఉపయోగపడే, కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకొని ఆక్సిజన్ అందించే మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతే తీసుకునే విధంగా సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ముఖ్యంగా గానుగ, వేప, చింత, జామ, నేరేడు చెట్లతో పాటు వివిధ రకాల పండ్లకు సంబంధించిన మొక్కలను నాటాలని, లక్ష మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను పగడ్బందీగా తీసుకోవడానికి ఫారెస్ట్,ఐటిసి, ఎంఆర్ఇజిఎస్ అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, సారపాక సర్పంచ్ కిషోర్ శివరామ నాయక్, ఫారెస్ట్ డిఆర్ఓ ధారావత్ కృష్ణ, ఐటిసి డిప్యూటీ జిఎం విశ్వనాథం,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

## వర్షాలు అడ్డొచ్చినా బొగ్గు కొరత ఉండదు

(మొదటి పేజీ తరువాయి...)

సహా రాష్ట్రంలోని అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నాణ్యమైన బొగ్గును తగినంతగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి చేసే మొత్తం బొగ్గులో దాదాపు 93 శాతం ఓపెన్‌కాస్ట్ గనుల నుంచే వస్తుందని భారీ వర్షాల సమయంలో గనుల్లో ఉత్పత్తి ప్రక్రియకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉంటుందని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు సరఫరాలో ఎలాంటి లోటు లేకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. వర్షాకాల పరిస్థితులను ముందుగానే అంచనా వేసి అన్ని ఓపెన్‌కాస్ట్ గనుల్లో అవసరమైన జాగ్రత్తలు చేపట్టామని, థర్మల్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు నిల్వలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం కలగకుండా సరిపడా స్టాక్‌ను అందుబాటులో ఉంచేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సింగరేణి ఏడాదికి సుమారు 28 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా చేస్తోందని, ప్రస్తుతం రోజుకు 60 వేల నుంచి 70 వేల టన్నుల వరకు బొగ్గు పంపిణీ జరుగుతోందని అధికారులు వివరించారు. తెలంగాణ విద్యుత్ అవసరాల విషయంలో రాజీ ఉండదని బొగ్గు నాణ్యతపైనా ప్రత్యేక శ్రద్ధ కొనసాగించాలని సీఎండీ ఆదేశించారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్‌వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్‌తో పాటు తెలంగాణ జెన్‌కో ఈడీ నగ్యా, డైరెక్టర్ రాజశేఖర్, సీఈ లక్ష్మయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి


(మొదటి పేజీ తరువాయి...)

సారించాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, నాన్–కడాస్ట్రల్ గ్రామాల రీ–సర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా పురోగతిని పరిశీలిస్తూ పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడీఓసీ కార్యాలయం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. జిల్లాలో భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, రీ–సర్వే, నక్షా కార్యక్రమాల పురోగతిపై వివరాలను రాష్ట్ర అధికారులకు నివేదించారు. ఈ సమావేశంలో ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాసరావు, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కలెక్టర్లు, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి అర్హ ఓటరు వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు . కార్యక్రమం అమలుపై క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీందర్ నాథ్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సిబ్బంది నవీన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




- అనర్హులను నియమించారా..?
- అర్హులను పక్కన పెట్టారా..?
- బీఈడీ అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత లేదా..?
- డిగ్రీ మెరిట్ తక్కువ ఉన్నవారికే అందలం..?
- రాజకీయ జోక్యంతోనే నియామకాలు జరిగాయా..?
- విద్యాశాఖ అధికారులకు తెలియకుండానే ప్రక్రియ పూర్తైందా..?
- సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికితీయాలని డిమాండ్

### ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల ఎంపికపై ...

# విచారణ జరిగేనా..?

ఇల్లందు పట్టణంలోని స్టేషన్ బస్తీ ప్రీ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల జరిగిన ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల ఎంపిక ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్హతలు, మెరిట్ ఆధారంగా కాకుండా ఇష్టానుసారంగా ఎంపికలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎంపిక ప్రక్రియ పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికంగా అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.... బీఈడీ అర్హతతో పాటు మెరుగైన విద్యార్హతలు, ఎక్కువ మెరిట్ మార్కులు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారికి అవకాశం దక్కలేదని తెలుస్తుంది. మరోవైపు తక్కువ మెరిట్ కలిగిన అభ్యర్థులకు పోస్టులు కట్టబెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎంపిక ప్రక్రియలో ఏ ప్రమాణాలను అనుసరించారనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

#### »» బీఈడీ అర్హతలను పరిగణనలోకి తీసుకోలేదా..?

స్టేషన్ బస్తీ ప్రీ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్ట్రక్చర్ పోస్టులకు మొత్తం 29 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. నాన్ లోకల్ వారిని పక్కకు పెట్టినట్లు సమాచారం. మిగిలిన వారిలో బీఈడీ అర్హత ఉన్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారికి ప్రాధాన్యత ఇవ్వలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బోధనా రంగంలో ప్రత్యేక శిక్షణ పొందిన అభ్యర్థులను విస్మరించడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

#### »» మెరిట్ జాబితా బహిర్గతం చేయాలని డిమాండ్?

ఇన్స్ట్రక్చర్ పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల మెరిట్ జాబితాను బహిరంగంగా ప్రకటించాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఎంపికకు ఉపయోగించిన ప్రమాణాలు, మార్కుల కేటాయింపు విధానం, ఎంపిక కమిటీ నిర్ణయాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నారు.

#### »» రాజకీయ జోక్యం జరిగిందా..?

ఇన్స్ట్రక్చర్ పోస్టు ఎంపికల వెనుక రాజకీయ ఒత్తిళ్లు, సిఫార్సులు పనిచేశాయనే జోరుగా ప్రచారం జరుగుతుంది. కొన్ని రాజకీయ పార్టీల నేతల ఒత్తిడితో అర్హతల కంటే పరిచయాలకు ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఎవరూ స్పందించలేదు.

#### »» విద్యాశాఖ అధికారుల పాత్రపై పలు అనుమానాలు?

ఇన్స్ట్రక్చర్ నియామక ప్రక్రియలో విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఎంత మేర ఉందనే అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. నిబంధనలకు అనుగుణంగా ఎంపికలు జరిగాయా లేదా అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

#### »» సమగ్ర విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి..!

స్టేషన్ బస్తీ ప్రీ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్ట్రక్చర్ ఎంపికలపై వస్తున్న ఆరోపణలు, అనుమానాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా స్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కోరుతున్నారు. ఎంపిక ప్రక్రియకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించి, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విచారణ అనంతరం వాస్తవాలు ఏవైనా బయటపడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉమ్మడి మండలాల క్రికెట్ సంబరాలు

### ♦ ఆళ్ళపల్లి పోలీస్ జట్టు విజేత



**ఆళ్ళపల్లి,జూన్19(ప్రజాజ్యోతి)** ఆళ్లపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి గుండాల మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లు శుక్రవారం విజయవంతంగా ముగిశాయని స్థానిక ఎస్సై సోమేశ్వర్ తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా పోటీలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని తీసుకొచ్చాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.టోర్నమెంట్‌లో ఆళ్లపల్లి పోలీస్ జట్టు విజేతగా, ఆళ్లపల్లి 'ఏ' జట్టు రన్నరప్‌గా నిలిచాయి. విజేత జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.15 వేల నగదు, షీల్డ్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. షాబీర్ పాషా సహకారంతో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రేసు ఎల్లయ్య అందజేశారు. రన్నరప్ జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ.10 వేల నగదు, షీల్డ్‌ను ఎం.డి. నయీమ్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్తలు గౌరిశెట్టి శ్రీనివాసరావు, బూరుగడ్డ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కరకపల్లి సుధాకర్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. యువత క్రీడల్లో రాణిస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం ఘనంగా ఎన్నిక

- భద్రాచలాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





**భద్రాచలం టౌన్, జూన్ 19 ప్రజాజ్యోతి**

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ 14వ నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకుంది. సంస్థ అధ్యక్షుడిగా ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారిగా ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ కృష్ణ ప్రసాద్, వీరయ్య, మహిళా విభాగం జాయింట్ కార్యదర్శిగా లక్ష్మీ సావిత్రి, పీఆర్ఓగా సంపత్, లీగల్ అడ్వైజర్‌గా రామరాజు తిరుమలరావు నియమితులయ్యారు. హార్టికల్చర్ అడ్వైజర్లుగా లయన్స్ డాక్టర్ గొల్ల భూపేతిరావు, కామిశెట్టి కృష్ణ (పార్క్ కృష్ణ) బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర, పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ, పాకాల దుర్గాప్రసాద్, భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్, పల్లంటి దేశప్ప, క్వెస్ట్ రాజారెడ్డి, చిట్టి లలిత, డాక్టర్ గొల్ల భూపతిరావు, ఉమాశంకర్ నాయుడు, పార్క్ కృష్ణార్జునరావు, బొలిశెట్టి రంగారావు, చింతిరియాల రవికుమార్, పరమి సోమశేఖర్, సోమరులు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం పుణ్యక్షేత్రం మాత్రమే కాకుండా పచ్చదనానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. యువ నాయకత్వంతో ఏర్పడిన గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం భద్రాచలాన్ని మరింత హరితవనంగా తీర్చిదిద్దాలని సూచించారు. పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజ సేవతో పాటు పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా నిజమైన పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్ మాట్లాడుతూ భద్రాచలం వంటి పవిత్ర క్షేత్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శి భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2026-27 సంవత్సరాన్ని భద్రాచలం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకునే విధంగా భారీ ఎత్తున వృక్షారోపణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజల సహకారంతో వేలాది మొక్కలు నాటి భద్రాచలాన్ని మరింత పచ్చదనంతో నింపేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని, అలాంటి పవిత్ర క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే మహోన్నత వృక్షారోపణ కార్యక్రమాలను విజయవంతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని నూతన కార్యవర్గం పేర్కొంది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రీన్ భద్రాద్రిని ప్రజలకు మరింత చేరువ చేస్తామని సభ్యులు తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**టేకులపల్లి, జూన్ 19,ప్రజాజ్యోతి:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరం కనకయ్య హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. దేశ ప్రజల సమస్యలను పార్లమెంట్ నుంచి ప్రజాక్షేత్రం వరకు బలంగా వినిపిస్తూ, భారతదేశ భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ గాంధీ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఖాదర్ బాబు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పూనెం చంద్రకళ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకటేష్, సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ





**చర్ల, జూన్ 19 :(ప్రజాజ్యోతి):** చర్ల మండలంలోని ఎంపీపీఎస్ చిన్నమిడిసిలేరు పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్య పుస్తకాలు , ఉచిత నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తకాలను అందజేసి, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యా సామగ్రి విద్యార్థుల చదువుకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**చర్ల, జూన్ 19 :(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత, దేశాభివృద్ధి కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు . దేశ ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న పోరాటం యువతకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంక రాజు, ఆవుల పుల్లారావు, కాపుల నాగరాజు, మేడబత్తిన మనోహర్, కుంజా చంటి, మేడబత్తిన వాసు, బ్రహ్మానంద రెడ్డి, పొగాకు సత్తిబాబు, వర్ష సూరిబాబు, సిని గిరి సుధాకర్, కట్రీ సంతోష్ రావు, కాయం శ్రీనివాస్ రావు, గొంది లీల ప్రసాద్, హర్షిక వీరభద్రం, రవికుమార్ తో పాటు పలువురు సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటలో భాగంగా స్పోర్ట్స్ డే





**చర్ల, జూన్ 19 :(ప్రజాజ్యోతి):** బడిబాట కార్యక్రమంలో భాగంగా చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జీహెచ్ఎస్)లో శుక్రవారం స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదిలో బోధించే మానసిక విద్య ఎంత ముఖ్యమో, శారీరక విద్య కూడా అంతే ప్రాధాన్యత కలిగి ఉంటుందని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు అవుట్‌డోర్, ఇండోర్ క్రీడలను పరిచయం చేసి వాటిపై ఆసక్తి పెంపొందించడం, ఆటపాటల ద్వారా పాఠశాల విద్య వైపు మరింత ఆకర్షించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థులు వివిధ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ పి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు, ఎం. గుణీ రాం, డి. శివరామకృష్ణ, పి. వెంకటేష్, బి. సుభద్ర, ఎస్. కృషయ్య, ఎస్. వరలక్ష్మి , పి. వినోద్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ పక్రియను వేగవంతం చేయాలి

- సీతారామ సీతమ్మ సాగర్ ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై కమిషనర్ సమీక్ష
- రైతుల పరిహారం చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- పెండింగ్ సమస్యల పరిష్కారానికి,రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ సమన్వయం పై దృష్టి

**అశ్వాపురం, జూన్ 19, ప్రజా జ్యోతి** జిల్లాలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులను దృష్టిలో పెట్టుకొని నిర్ణిత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచన భూ సేకరణ పరిహారం చెల్లింపులపై అధికారులతో విస్తృత సమీక్షసాగునీటి ప్రాజెక్టుల అమలకు అడ్డంకులను తొలగించాలని ఆదేశంజిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించడమే లక్ష్యమని స్పష్టం ప్రాజెక్టు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్ రైతులకు పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్&ఆర్, ఇరిగేషన్ భూసేకర ణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిపై సమీక్షసీతారామ, సీతమ్మసాగర్ ప్రాజెక్టుల పనుల పరిశీలనరైతులకు న్యాయమైన పరిహారం అందించాలని ఆదేశంపెండింగ్ అంశాల పరిష్కారానికి శాఖల సమన్వయం అవసరంసీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, సీతమ్మసాగర్ సహా జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిని సమీక్షించిన కమిషనర్ కె. శివకుమార్ నాయుడు, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల వారీగా భూసేకరణ స్థితిగతుల సమీక్షకోర్టు కేసులు, అటవీ అనుమతులపై చర్చఅవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచనసాగునీటి ప్రాజెక్టుల పూర్తి లక్ష్యంగా కార్యాచరణకమిషనర్ శివకుమార్ నాయుడు సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో సమీక్షరైతులకు పరిహారం చెల్లింపుల్లో జాప్యం వద్దుసీతారామ, సీతమ్మసాగర్ పనుల పురోగతిపై సమీక్షపెండింగ్ భూసేకరణ అంశాల పరిష్కారానికి ఆదేశాలుప్రాజెక్టుల పూర్తి కోసం శాఖల సమన్వయంపై దృష్టి పెట్టాలని తెలియజేశారు.





## భూభారతి వచ్చినా రైతుల సమస్యలకు పరిష్కారం ఎక్కడ?




**అశ్వాపురం, జూన్ 19, ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం, పారదర్శక భూ రికార్డుల నిర్వహణ కోసం భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చినప్పటికీ అశ్వాపురం మండల రైతుల సమస్యలు మాత్రం కొనసాగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరణి రికార్డులు భూభారతిలోకి మారినా పాత రికార్డులు, పెండింగ్ దరఖాస్తుల విషయంలో స్పష్టత లేక రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు.అప్పీల్ వ్యవస్థ కూడా సమర్థంగా పనిచేయకపోవడంతో కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని రైతులు చెబుతున్నారు. రెవెన్యూ సర్వేల్లో పొరపాట్లు, పాత పహాణీల ఆధారంగా భూ లావాదేవీలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తున్నారు. కొంతమంది భూములు అసలు యజమానులకు తెలియకుండానే ఇతరుల పేర్లకు మారుతున్నాయన్న ఫిర్యాదులు కూడా వినిపిస్తున్నాయి.భూమి పట్టాల సమస్యల పరిష్కారం కోసం పదే పదే దరఖాస్తులు చేసుకున్నా అధికారులు స్పందించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు-సిఐ రాజు వర్మ



**చర్ల, జూన్ 19: (ప్రజా జ్యోతి ):** రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చర్ల సిఐ రాజు వర్మ సూచించారు. మొబైల్ ఫోన్లకు వచ్చే గుర్తు తెలియని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని ఆయన హెచ్చరించారు.ఇటీవలి కాలంలో యువత సులభంగా డబ్బు సంపాదించాలని ఆశించి ఇన్‌స్టంట్ లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకుంటూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంటున్నారని తెలిపారు. దీంతో పలువురు ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని, ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మండల పరిధిలో మైనర్లకు వాహనాలు నడిపేందుకు ఇచ్చినట్లు గుర్తిస్తే సంబంధిత తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఎస్‌హెచ్‌ఓ రాజు వర్మ స్పష్టం చేశారు.

## స్వర్ణభద్రకవచాలతో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య



**భద్రాచలం టౌన్, జూన్ 19, ప్రజాజ్యోతి** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శుక్రవారం సందర్భంగా స్వర్ణభద్ర కవచాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# 930 పి నేషనల్ హైవేకు మోక్షం ఎప్పుడో..?

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇల్లందు–కొత్తగూడెం రహదారి
- గుంతలతో ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారి
- రోజు వేలాది మంది ప్రయాణికులకు నరక యాతన
- టెండర్లు ప్రకటించి చేతులు దులుపుకుంటున్న అధికారులు?
- ప్రమాదం జరిగాకే స్పందిస్తారా..? అంటూ ప్రజల ఆగ్రహం

**టేకులపల్లి, జూన్ 19,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు–కొత్తగూడెం ప్రధాన రహదారిగా ఉన్న 930 పి నేషనల్ హైవే దుస్థితి రోజురోజుకూ మరింత తీవ్రమవుతోంది. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాలను అనుసంధానించే ఈ కీలక రహదారిపై భారీ గుంతలు ఏర్పడి, పలు ప్రాంతాల్లో రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా టేకులపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ప్రతి రోజూ ఈ రహదారిపైనే ఆధారపడాల్సి రావడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇల్లందు, టేకులపల్లి, కొత్తగూడెం మధ్య రోజుకు వేలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నాయి.సింగరేణి ప్రాంతాలకు సంబంధించిన బొగ్గు లారీలు, భారీ సరుకు రవాణా వాహనాలు అధిక సంఖ్యలో తిరుగుతుండటంతో రహదారి వేగంగా దెబ్బతింటోందని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో గుంతల్లో నీరు నిలిచి వాటి లోతు అంచనా వేయలేని పరిస్థితి నెలకొని ప్రమాదాల ముప్పు మరింత పెరిగింది.రహదారి మరమ్మతులు, విస్తరణ పనులపై పలుమార్లు హామీలు వచ్చినప్పటికీ అవి కాగితాలకే పరిమితమవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. టెండర్లు ప్రకటించడం తప్ప పనులు ప్రారంభమైన దాఖలాలు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు.సమస్యను అధికారులు,ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.

### ››› ప్రమాదాలకు నిలయంగా మారిన హైవే

రోడ్డుపై భారీ గుంతలు, కుంగిపోయిన సైడ్ షోల్డర్లు, సరైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని వాహనదారులు వాపోతున్నారు.

### ››› అత్యవసర సేవలకూ అవరోధం

రోడ్డు దుస్థితి కారణంగా అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, ఇతర అత్యవసర సేవలు సకాలంలో చేరడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతుండగా మరోవైపు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ››› తక్షణ చర్యలు చేపట్టాలి

930 పి నేషనల్ హైవేపై వెంటనే ప్రత్యేక దృష్టి సారించి గుంతలు పూడ్చడం, దెబ్బతిన్న ప్రాంతాల్లో అత్యవసర మరమ్మతులు చేపట్టడం, రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగాక స్పందించడం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు."930 పి నేషనల్ హైవేకు మోక్షం ఎప్పుడో..? ప్రజల ప్రాణాలకు భరోసా ఎప్పుడు..?" అనే ప్రశ్నకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి

- సాదాబైనామా, గిఫ్ట్, వారసత్వ భూములకు హక్కులు కల్పించాలని విజ్ఞప్తి
- భూ భారతి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని
- కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ డిమాండ్



**టేకులపల్లి,జూన్19,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ తహసీల్దార్‌ను కోరారు. శుక్రవారం టేకులపల్లి మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక మంది రైతులు సాదాబైనామా, గిఫ్ట్, వారసత్వ బదలాయింపు, ఇతర కొనుగోళ్ల ద్వారా వ్యవసాయ భూములను పొందినప్పటికీ ఇప్పటికీ వారి పేర్లపై పూర్తి స్థాయి హక్కులు నమోదు కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అటువంటి భూములను రైతుల పేరిట నామాంతరం చేసి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను భూ భారతి పోర్టల్‌లో నమోదు చేసి వాటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. పట్టాలు లేని రైతుల జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించి అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం అర్హులైన వారికి వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూములకు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేకపోవడం వల్ల అనేక మంది రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, రైతు భరోసా, పంట రుణాలు, పంట బీమా వంటి పథకాల ప్రయోజనాలను పొందలేకపో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని టేకులపల్లి మండలంలోని అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ఈశ్వర్ నాయక్, మండల అధ్యక్షుడు మూడు పవన్, కాంగ్రెస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన ర్యాలీ

- ఉచిత జన్యు నిర్ధారణ పరీక్షల శిబిరం




**టేకులపల్లి,జూన్19,ప్రజాజ్యోతి:** ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ కోసం ఉచిత జన్యు నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. అసాంక్రమిక వ్యాధుల (ఎన్‌సీడీ) జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సికిల్ సెల్ క్యారియర్లకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ, 2047 నాటికి భారతదేశం నుంచి సికిల్ సెల్ రక్తహీనత వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత నిర్ధారణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సికిల్ సెల్ ఎనీమియా అనేది తల్లిదండ్రుల నుంచి పిల్లలకు జన్యుపరంగా సంక్రమించే రక్త సంబంధిత వ్యాధి అని వివరించారు.ఈ వ్యాధి కారణంగా ఎర్ర రక్తకణాలు కొడవలి ఆకారంలోకి మారి త్వరగా నాశనం కావడంతో శరీరానికి తగినంత ఆక్సిజన్ అందక బలహీనత, అలసట, బరువు తగ్గడం, కామెర్లు,కాలేయం,ప్లీహం వాపు, తీవ్రమైన నొప్పులు వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. వివాహానికి ముందు యువతీ యువకులు, సంతానం కోరుకునే దంపతులు, గర్భిణీలు, ప్రమాదం ఉన్న కుటుంబాలకు చెందిన వారు తప్పనిసరిగా సికిల్ సెల్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సికిల్ సెల్ వ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా సరైన చికిత్స అందించడంతో పాటు భవిష్యత్ తరాలకు వ్యాధి సంక్రమణను నివారించవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ) నుంచి వచ్చిన డాక్టర్ గిరిరాజ్ రతన్ చందక్ ఆధ్వర్యంలోని వైద్య బృందం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించింది.అంతకు ముందు సికిల్ సెల్ ఎనీమియాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్, మనిషా, పుణ్యశ్రీ, ఆరోగ్య విస్తరణ అధికారులు రాంప్రసాద్, హరికిషన్, దేవా, పున్నమయ్య, రంజిత్, పబ్లిక్ హెల్త్ నర్స్ అధికారులు చంద్రకళ,విజయ, కౌన్సిలర్లు హారిక, ఇంద్రజ, రుక్సానా,ధరణి,కిరణ్ కుమారి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల కొనుగోళ్ల బాధ్యత ప్రభుత్వాలదే.. రైతులను ఆదుకోవాలి

- : ఏఐకేఎంఎస్



ఆళ్ళపల్లి, జూన్19(ప్రజా జ్యోతి ) పంటల కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు నిరసనగా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ఆళ్లపల్లిలో రైతులు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఆళ్ళపల్లి రామాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి మాట్లాడుతూ, ఎరువుల ధరల పెంపు, రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం, పంటల కొనుగోలు బకాయిల చెల్లింపులు లేకపోవడం, నకిలీ విత్తనాల నియంత్రణలో వైఫల్యం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. మండల అధ్యక్షుడు కొమరం సత్యనారాయణ, కార్యదర్శి పూనెం రంగయ్య మాట్లాడుతూ ఆదివాసీ రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతు రక్షణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మేస్ గోపాల్, వాగబోయిన రాంబాబు, గొగ్గల బోజ్జయ్య, ఇస్లావత్ రాందాస్, పూసం రాంబాబు, గొగ్గల గాదాలు, ఈసం ఎల్లయ్య, తోట వీరభద్రం, పూనెం బతుకయ్య, పూనెం రమేష్, బొమ్మెర్ల సమ్మయ్య. అఖిల భారత రైతు కూలి సంఘం మండల కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి గ్రంథాలయానికి నూతన భవనం మంజూరు

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కార్యదర్శి కరుణకు మారికి అభినందనలు



టేకులపల్లి, జూన్ 19, ప్రజా జ్యోతి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే. కరుణకుమారిల కృషితో టేకులపల్లి శాఖ గ్రంథాలయానికి నూతన భవనం మంజూరు కావడం పట్ల పలువురు పాఠకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. టేకులపల్లి శాఖ గ్రంథాలయం గత 20 సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉండి, భవనం ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితిలో ఉండేది. దీంతో పాఠకులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రంథాలయానికి నూతన భవనం అవసరాన్ని గుర్తించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కార్యదర్శి కరుణకుమారి ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేయడం ద్వారా భవన నిర్మాణానికి అనుమతులు సాధించారు. చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తక్కువ కాలంలోనే సమర్థవంతమైన పరిపాలన, గ్రంథాలయాల అభివృద్ధిపై అంకితభావంతో పనిచేస్తున్న వీరబాబు కృషి ఫలితంగానే టేకులపల్లి శాఖ గ్రంథాలయానికి కొత్త భవనం మంజూరైందని స్థానికులు పేర్కొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో రాహుల్తో ఉన్న సమన్వయం, అధికారులతో సత్సంబంధాలు కూడా ఈ ప్రక్రియ వేగవంతం కావడానికి దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు. నూతన భవనం నిర్మాణం పూర్తయితే విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, టేకులపల్లి ప్రాంతంలో విద్యా వికాసానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు



ములకలపల్లి, జూన్ 19(ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్, ఎన్ఆర్ఐ తాండ్ర వెంకటేశ్వరరావు శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. అలాగే తన తండ్రి స్వర్గీయ తాండ్ర నారాయణరావు స్మారకార్థం టీఎన్ఆర్ ట్రస్టును స్థాపించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తాండ్ర వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కేటీఆర్ అభినందించినట్లు తెలిపింది. ఇదే సేవా స్ఫూర్తితో ములకలపల్లి మండలంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కేటీఆర్ సూచించినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు.

# అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవంలో ఆధ్యాత్మిక సందడి

- ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలతో పాటు స్వామి వారి ఊరేగింపు





అన్నపురెడ్డిపల్లి, జూన్ 19 (ప్రజా జ్యోతి): అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను రామాలయం కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి దర్శనం కోసం గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధులన్నింటిలో భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. మహిళలు హారతులు పట్టి స్వామివారిని ఆహ్వానించగా, భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, పాడి పంటల సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు, దాతలకు రామాలయం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీలో 35 కుటుంబాలు చేరిక

- హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలి
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పిలుపు



ములకలపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి) : మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీకి చెందిన సుమారు 35 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి తమ మాతృసంస్థ అయిన సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు వారికి ఎర్రజెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కుంజా కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆవునూరి మధు పాల్గొని మాట్లాడారు. దేశంలో నూతన ప్రజాస్వామ్య విప్లవం సాధించాలంటే న్యూడెమోక్రసీ పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం అనేక మంది అమరవీరులు ప్రాణత్యాగాలు చేశారని, గిరిజనులు, పేదల హక్కుల కోసం పోరాడిన చరిత్ర తమ పార్టీదేనని పేర్కొన్నారు. ప్రస్తుత పాలక వర్గాలు ఆదివాసీల భూములను హరించే విధానాలను అమలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. హరిత హారం పేరుతో ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ గిరిజనులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. విప్లవ శక్తుల మధ్య ఉన్న విభేదాలను పక్కనబెట్టి అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో హిందుత్వ ఫాసిస్టు రాజకీయాలు బలపడుతున్న నేపథ్యంలో ఎర్రజెండా పార్టీలన్నీ ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి ముందు గ్రామంలో పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించాయి. అనంతరం అమరవీరుల జెండాను ఈసం వెంకన్న ఆవిష్కరించగా, డివిజన్ కార్యదర్శి ఎస్కే ఉమర్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించారు. పార్టీలో చేరిన 35 కుటుంబాల సభ్యులు న్యూడెమోక్రసీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరుతున్నట్లు ప్రకటించారు. నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్య సాధన కోసం పార్టీతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి ఎస్కే ఉమర్, నాయకులు ఇంటిక లక్ష్మి, సవాల్ ఆదినారాయణ, రాఘవులు, మడివి చంద్రం, సురేష్, బత్ర నాగరాజు, ముదిగొండ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాల మాయలో పడొద్దు..

- క్షుద్ర పూజలకు పాల్పడితే కఠిన చర్యలు
- అమాయక ప్రజలను మోసం చేసే వారిని ఉపేక్షించం - ఎస్ఐ మధు ప్రసాద్



ముల్కలపల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి): సమాజంలో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాలు, క్షుద్ర పూజలు వంటి అంధవిశ్వాసాలను ప్రజలు నమ్మవద్దని ముల్కలపల్లి ఎస్ఐ మధు ప్రసాద్ సూచించారు. ముల్కలపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమలాపురం గ్రామంలో "మూఢనమ్మకాల నిర్మూలన – క్షుద్ర పూజలపై అవగాహన" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ, శాస్త్ర సాంకేతిక రంగం ఎంతగా అభివృద్ధి చెందినా కొందరు వ్యక్తులు గుప్తనిధులు, క్షుద్ర పూజలు, చేతబడుల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజల భయాలను ఆసరాగా చేసుకుని డబ్బులు గుంజే వారిపై, సమాజంలో భయాందోళనలు సృష్టించే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో నిమ్మకాయలు, కుంకుమ, పసుపు, కర్పూరం వంటి వస్తువులు కనిపించినా భయపడాల్సిన అవసరం లేదని, అవి కేవలం కొందరు మోసగాళ్లు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చేసే చర్యలేనని స్పష్టం చేశారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్యులను సంప్రదించాలే తప్ప బాబాలు, తాంత్రికులను నమ్మి మోసపోవద్దని సూచించారు. గుప్తనిధుల తవ్వకాలు, అనుమానాస్పద పూజలు, చేతబడి పేరుతో వేధింపులు వంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అంధవిశ్వాసాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాపురం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సర్పంచ్ వగ్గెల రాధ రూ.20 వేల విరాళాన్ని ప్రకటించారు. గ్రామ భద్రత కోసం ఆమె చేసిన సహకారాన్ని ఎస్ఐ మధు ప్రసాద్ అభినందించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ
- సేవా కార్యక్రమాలతో కాంగ్రెస్ నేతల వినూత్న నిర్వహణ
- రాహుల్ గాంధీ ఆశయాలే కాంగ్రెస్ కార్యకర్తలకు మార్గదర్శకం : తోట దేవి ప్రసన్న



**కొత్తగూడెం, జూన్ 19 ( ప్రజాజ్యోతి )** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవి ప్రసన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం అనే విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. భారత జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలను ఏకం చేయడమే కాకుండా సామాన్యుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. రోగులకు స్వయంగా పండ్లు, బ్రెడ్ అందజేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి ముఖాల్లో చిరునవ్వు చూడడమే రాహుల్ గాంధీకి తాము అందించే నిజమైన జన్మదిన కానుక అని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారానే నాయకుల ఆశయాలను సాకారం చేయవచ్చని వారు అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ అంటే కేవలం ఒక పేరు కాదు.. కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిలిచిపోయిన విశ్వాసానికి చిరునామా అని దేవి ప్రసన్న అన్నారు. ద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రేమ, మానవతా విలువలు, సోదరభావం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. నఫరత్ కే బజార్ మే మొహబ్బత్ కి దుకాన్ అనే సందేశాన్ని దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన మహోన్నత నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకునేందుకు పాదయాత్రలు చేస్తూ రైతులు, కార్మికులు, యువత, మహిళల సమస్యలను జాతీయ వేదికపై ప్రస్తావిస్తున్న రాహుల్ గాంధీ స్ఫూర్తితో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ ఎం. ప్రసాద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మంద హనుమంతు, బట్టు మురళి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సత్తి రెడ్డి, కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ద్వారా కాంగ్రెస్ నాయకులు సామాజిక బాధ్యతను చాటుకున్నారని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఆసుపత్రిలోని రోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## కాంగ్రెస్‌లోకి 250 కుటుంబాల చేరిక



**చర్ల, జూన్ 19:(ప్రజాజ్యోతి):** చర్ల మండలంలోని ఎర్రబోరు, రామచంద్రపురం, కుర్నపల్లి గ్రామాలకు చెందిన సుమారు 250 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పార్టీలో చేరిన కుటుంబాలకు కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొత్త సభ్యులకు పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను వివరించి ప్రజా సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు . గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై న మ్మకంతోనే వివిధ గ్రామాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చే రుతున్నారని నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌ రవం, గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చే యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బంపేటలో బడిబాట ర్యాలీ



**చర్ల, జూన్ 19 :(ప్రజాజ్యోతి):** చర్ల ప్రాజెక్టు పరిధిలోని సుబ్బంపేట సెక్టార్ సుబ్బంపేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అమ్మమాట–అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం చివరి రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామ యువత, స్థానికులు పాల్గొని విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ గ్రామ వీధుల్లో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువతకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలను వివరించి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాక సత్యనారాయణ, సెక్టార్ సూపర్‌వైజర్ బంద స్వరూపరాణి, గ్రామ కార్యదర్శి సర్వేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, ఆయా లక్ష్మి, ఆశా కార్యకర్త సమ్మక్కతో పాటు గ్రామస్తులు విశాలి, సీతారత్నం, సుబ్బలక్ష్మి, కృప భవాని, నాగభవాని, రామక్క, సాయి, భరత్, రవీంద్ర, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల, జూన్ 19 (ప్రజాజ్యోతి):** చర్ల మండలంలో నిర్మాణం పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న చివరి విడత బిల్లులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేసి పనులు పూర్తిచేశారని తెలిపారు. అయితే ఇళ్ల నిర్మాణం పూర్తై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ చివరి విడత బిల్లులు విడుదల కాకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి బిల్లులు అందుతాయనే నమ్మకంతో అప్పులు తీసుకున్న లబ్ధిదారులు ప్రస్తుతం వడ్డీ భారం మోయలేక తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. సొంత ఇంటి కల నెరవేరినప్పటికీ, బిల్లుల జాప్యంతో కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల గృహ నిర్మాణ పథకాన్ని విజయవంతం చేయాలంటే ప్రభుత్వం లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, చర్ల మండలంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ఇందిరమ్మ ఇళ్ల చివరి విడత బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని అన్నారు .

## పోడు రైతులకు అండగా ఉంటా.. ఎమ్మెల్యే

- అటవీశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే
- మళ్లీ సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశం

**పినపాక, జూన్ 19(ప్రజాజ్యోతి)** పినపాక మండలంలోని బోటిగూడెం, బందగిరినగర్ గ్రామాలకు చెందిన గిరిజన పోడు రైతుల సమస్యపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తక్షణమే స్పందించారు. అటవీశాఖ అధికారులు తమను వ్యవసాయం చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని రైతులు పినపాక మండలంలో పర్యటించిన ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రంపై ఆయన సానుకూలంగా స్పందించి, వారికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. గత కొంతకాలంగా బోటిగూడెం, బందగిరినగర్ గ్రామాల్లోని సుమారు 45 గిరిజన కుటుంబాలు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. అయితే ఇటీవల అటవీ శాఖ అధికారులు వారి వ్యవసాయ పనులను అడ్డుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ జీవనాధారమైన భూములను కాపాడాలని కోరుతూ గిరిజన రైతులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి తమ సమస్యను వివరించారు. రైతుల ఆవేదనను విన్న



ఎమ్మెల్యే వెంటనే అటవీశాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గిరిజన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, సంబంధిత భూములపై మరోసారి సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని అధికారులను ఆదేశించా రు. అర్హులైన గిరిజన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, వారి హక్కులను పరిరక్షించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందనపై బోటిగూడెం, బందగిరినగర్ గ్రామాల గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశ స్కీమ్‌కు కొత్త ఊపు

- ప్యానెల్ సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్ నియామకం
- బాల్య వివాహాల నిర్మూలన, బాధిత బాలికలకు న్యాయ సహాయం లక్ష్యం





**కొత్తగూడెం , జూన్ 19 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆశ స్కీమ్ బలోపేతానికి కీలక చర్యలు చేపట్టారు. ఈ స్కీమ్‌లో ప్యానెల్ సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు గాజుల రామమూర్తి , షాజహాన్ పర్వీన్ లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి . ప్రేమలత నియమించారు. ఈ మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. బాల్య వివాహాల నివారణ, బాలికల హక్కుల పరిరక్షణ, చట్టపరమైన సహాయ సేవల విస్తరణలో భాగంగా ఈ నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్యానెల్ సభ్యులుగా నియమితులైన గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. బాల్య వివాహాలకు గురయ్యే బాలికలను గుర్తించడం, బాధితులకు అవసరమైన న్యాయ సహాయం అందించడం వారి హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవడం సంబంధిత శాఖలతో సమన్వయం చేయడం వంటి బాధ్యతలను నిర్వర్తించనున్నారు. అలాగే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బాలల హక్కుల పరిరక్షణ, మహిళా సాధికారత, చట్టపరమైన అవగాహన పెంపు దిశగా ఆశ స్కీమ్ ద్వారా విస్తృత స్థాయిలో చర్యలు కొనసాగనున్నాయి. బాల్య వివాహాలపై సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేందుకు తమ వంతు సేవలను అందిస్తామని నూతనంగా నియమితులైన ప్యానెల్ సభ్యులు తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు న్యాయ సేవాధికార సంస్థ చేపడుతున్న చర్యలకు ఈ నియామకాలు మరింత బలం చేకూరుస్తాయని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# పాల్వంచలో తెల్లరాయి మాటున చీకటి వ్యాపారం

- అక్రమ తవ్వకాలు తవ్వి తెల్లరాయిని తరలి స్తున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న అధి కారులు







**కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ, జూన్ 19,(ప్రజా జ్యోతి)** పాల్వంచలో కొంతమంది అక్రమార్కులు ధనార్జన ధ్యేయంగా అక్రమ తవ్వకాలు తవ్వి ఎంతో విలువైన తెల్ల రాయిని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ__ అమ్ము కుంటూ సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడు తున్నవైనం పాల్వంచలో బహు టంగా జరుగుతుంది, ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం తెలిసి తెలియనట్లుగా వ్యవహరిస్తు న్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి, వివరాల్లోకి వెళితే పాల్వంచ మండలంలోని బిక్కుతండా గ్రామ పంచాయతీ పరిధిలో కమ్మ రిగూడెం గ్రామ శివారు లో ఓ రైతు భూమిలో తెల్లరాయి నిక్షేపాలు ఉన్నట్లు నిర్ధారణ అయింది, కానీ రైతు పొలంలో వెలువ డిన తెల్ల రాయిని వాటి తవ్వకాలకు మైనింగ్, రెవెన్యూ శాఖల ద్వారా అను మతులు పొందిన తర్వాతనే క్వారీ నిర్వ హించాల్సి ఉండగా కొందరు నాయ కుల అండదండలతో తెల్లరాయి ఉన్న భూమిలో జెసిబి మిషన్ తో పెకిలించి ఇతర రాష్ట్రాలకు లారీల ద్వారా తరలి స్తున్నట్లు సమాచారం ?కాగా ఈ తెల్లరాయిని గ్లాస్ (అద్దాలు) తయా రీలో ఇతర పారిశ్రామిక అవసరాల కోసం వినియోగిస్తారు. అదేవిధంగా కంప్యూటర్ చిప్స్, పౌడర్ల తయారీకి కూడా వినియోగిస్తుంటారు. దీంతో తెల్లరాయికి మార్కెట్లో డిమాండ్ పెరి గింది, ముందుగా తెల్లరాయిని పరీక్షిం చిన తర్వాత నాణ్యతను బట్టి ధరను నిర్ధారిస్తారు. తెల్లరాయిని ఇతర రాష్ట్రా లకు తరలించాలంటే టన్నుకు రూ.150 నుంచి రూ.200 చొప్పున ప్రభుత్వానికి రాయల్టీని చెల్లించాల్సి ఉంటుంది. కానీ అలాంటి నియమ నిబంధనలు జరగడంలేదని తెలు స్తోంది, ఈ విషయంపై పాల్వంచ తాసి ల్దార్ దారా ప్రసాద్ ను వివరణ కోరగా తెల్లరాయి తవ్వ కాలు నిర్వహిస్తున్నట్లు మాకు ఎలాంటి సమాచారం లేద న్నారు, మైనింగ్ ద్వారా గానీ, రెవెన్యూ శాఖ దారా గానీ తప్పనిసరిగా తవ్వకా లకు అనుమతులు పొంది ఉండాలని, అనుమతులు లేకుండా తెల్లరాయి క్వారీని నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని తాసిల్దార్ తెలిపారు , పగలు రాత్రి తేడా లేకుండా ఈ తెల్ల రాయి తవ్వకాలు జరుగు తుంటే సంబంధిత శాఖ అధికారులు శాఖలు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ఇప్పటి కైనా అధికారులు స్పందించి కమ్మరి గూడెం గ్రామానికి చెందిన రైతు భూమిలో వెలువడిన నిక్షేపాలను పరి శీలించి తెల్ల రాయిని ఇతర ప్రాంతా లకు తరలించకుండా అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతు న్నారు

# ఈనెల 21న జరిగే నీట్ పరీక్షా కేంద్రాలను వెల్లడించిన జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్19 ,(ప్రజాజ్యోతి)** ఈనెల 21న ఆదివారం నిర్వ హించే నీట్ 2026 పరీక్ష కేంద్రాల వివ రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ అంకిత్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలలో నీట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లుగా తెలి పారు. మొదటగా సింగరేణి కాలరీస్ ఉమెన్స్ డిగ్రీ ,పీ.జీ కళాశాల యందు 360 మంది విద్యార్థులు , టీజీ ఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ ,జూనియర్ కళాశాల (బాలికలు) పాల్వంచ సెంటర్లో 288 మంది విద్యార్థులు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అటానమస్ పాల్వంచ నందు 240 మంది విద్యార్థులు, ఎస్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల కొత్తగూడెం నందు 240 మంది విద్యార్థులు ఇలా మొత్తం 1,128 మంది విద్యార్థులు ఈ జిల్లా నందు పరీక్షకు హాజరుకానున్నారనీ తెలిపారు. ఏ మేరకు నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కొన్ని సూచనలను చేశారు.విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు గంటలు ముందుగానే తమకు కేటాయిం చిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ,ఒక్క నిమిషం ఆలస్యమైనా గేట్స్ మూసే స్తారని, అదేవిధంగా అభ్యర్థులు హాల్ టికెట్లో సూచించిన పరీక్షా కేంద్రం ఉన్న ప్రాంతాన్ని ముందుగానే తెలుసుకోవడం ద్వారా పరీక్ష రోజు ఇబ్బందులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ , చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డు , రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తప్ప నిసరిగా వెంట తీసుకురావాలని , ,వదులుగా ఉండే దుస్తులను ధరించాలని సూచించారు . మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు, ఎల క్ట్రానిక్ వస్తువులు , ఆర్నమెంట్స్, ఇతర నిషేధిత వస్తువులు పరీక్షా కేంద్రానికి తీసుకు రాకూడదని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికా కుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని తల్లిదండ్రులు కూడా విద్యార్థులను సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరేలా చూడాలన్నారు ,నీట్ పరీక్ష ప్రతిష్టాత్మ కమైన జాతీయస్థాయి ప్రవేశపరీక్ష కావున విద్యార్థులు, తల్లితండ్రులు పరీక్షా సిబ్బంది అందరూ ఎన్ టి ఏ నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను పాటించాలని ,నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే సంబంధిత చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

- పర్స వెంకట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 19 (ప్రజా జ్యోతి ):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పర్స వెంకట్ ఆధ్వర్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచనల మేరకు కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ గాంధీ ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయ కుడని పర్స వెంకట్ పేర్కొన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన చేపడుతున్న కార్యక్రమాలు విశేష ఆదరణ పొందుతున్నాయని తెలి పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్న రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతాం నరసింహరావు, దుబ్బకుల రాము, లక్మారెడ్డి, శ్రీ భ్రమ రాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణ, మర్రి గూడెం ఉప సర్పంచ్ గాలం కటంరాజు, మాజీ సర్పంచ్ బోడా పద్మ, మాయర కృష్ణ, చెవుల ముత్యం, తాటి బాబు, సాయి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లాలో రైతులకు యూరియా బుకింగ్‌లలో 72.66 శాతం పంపిణీ పూర్తి

- జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 19 ,(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకా లంలో ఎరువులు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన యూరియా బుకింగ్ విధానం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతుల అవసరా లకు అనుగుణంగా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచడంతో పాటు, బుకింగ్ చేసిన రైతులందరికీ సరఫరా చేస్తున్నామని అన్నారు , జూన్ 19 నాటికి జిల్లాలో మొత్తం 10,014 మంది రైతులు యూరియా బుకింగ్ చేసుకోగా, 39,944 బస్తాల యూరియా బుక్ చేయబడిందన్నారు, ఇందులో 28,980 బస్తాలు రైతులకు పంపిణీ చేయడం ద్వారా 72.66 శాతం సరఫరా పూర్తయింద న్నారు, ప్రస్తుతం జిల్లాలో 1,304.10 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పి ఏ సి ఎస్ రైతు వేది కలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏఈఓలు, ఏఓలు, మండల వ్యవసాయ అధికా రులు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు ఎరువుల పంపిణీని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రైతులు అవసరమైన మేరకు మాత్రమే యూరియాను బుక్ చేసుకోవా లని, అధికంగా కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని సూచించారు.రైతులు యూరియా బుకింగ్, సరఫరా , ఇతర వ్యవసాయ సేవలకు సంబంధించి సమీప వ్యవసాయ విస్తరణ అధికారి , వ్యవసాయ అధికారి లేదా మండల వ్యవసాయ అధి కారులను సంప్రదించాలని తెలిపారు.

# అక్రమ రేషన్ తరలిస్తున్న లారీ పట్టివేత




**బూర్గంపహాడ్, జూన్ 19 (ప్రజా జ్యోతి):** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని బూర్గంపహాడ్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బూర్గంపహాడ్ మార్కెట్ యార్డు సమీపంలో సాధారణ తనిఖీలు చేపడుతుండగా లారీ అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం జగ్గయ్యపేట నుంచి చత్తీస్గఢ్ రాష్ట్రానికి ఈ రేషన్ బియ్యం తరలిస్తున్న ట్లుగా గుర్తించి సుమారు 28 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని లారీని సీజ్ చేసి డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

- అతివేగమే ప్రమాదానికి కారణం





**టేకులపల్లి, జూన్ 19, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన కుంజా రాజా బాబు (35) ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజా బాబు కోయ గూడెం గ్రామానికి చెందిన పెరుగు వెంకన్నకు చెందిన ట్రాక్టర్‌కు యాక్టింగ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం కోయగూడెం నుంచి సంపత్‌నగర్ వైపు ఇసుక లోడింగ్ కోసం ఖాళీ ట్రాక్టర్‌ను తీసుకెళ్తుండగా దంతాలతండా గ్రామం సమీప గల కృష్ణమూర్తి కుంట శుక్రవారం ప్రమాదం చోటుచేసుకుంది.ట్రా క్టర్‌ను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొలంలోకి దూసుకెళ్లి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో రాజా బాబుకు ఛాతీ, ప్రక్కటెముకల వద్ద తీవ్ర గాయాలు కాగా, ట్రాక్టర్‌లో ఉన్న గంగారం గ్రామానికి చెందిన బూర్కే నాగేశ్వరరావుకు స్వల్ప గాయాల య్యాయి.గాయపడిన వారిని వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చగా, మార్గమధ్యంలోనే రాజా బాబు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారిం చారు. మృతుడి తల్లి కుంజా లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టేకులపల్లి ఎస్ఐ ఏ. రాజేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.